# పల్లవి లేని పాట



సత్యవతీమూర్తి

రామారావుకు వీడ్కోలు చెప్పి బస్సుస్టాండు నుండి తిరిగి వస్తుంటే గుర్తొచ్చింది, రాధ పని చేస్తున్న స్కూలు అక్కడికి దగ్గరేనన్నమాట. ఎండ ఎక్కువగా ఉన్నా, రాధతో మాట్లాడాలన్న ఉత్సాహంతో సైకిలు అటు మళ్ళించాను.

అది పెద్ద స్కూలే ఒక క్లాసురూము బయట ఎండలో నిలబడి ఉన్నారు కొంత మంది పిల్లలు. చెమటలు కారుతూంటే, చేతుల్లో పుస్తకాలకేసి చూస్తూ చదువుతున్నారు పాపం! చిన్న పిల్లలు!! వాళ్లలో కొంత మంది ఏడుస్తూ చదువుతూంటే జాలేసింది.

ఒక్కొక్క రూమే చూసుకుంటూ వెడుతన్నాను అరె! అది రాధ క్లాసురూమే. అక్కడ పరిస్థితి యింకా ఘోరంగా ఉంది. నా రాక గమనించని రాధ ఎదురుగా యిద్దరు పిల్లలు చేతులు చాచుకొని భయంగా చూస్తూ నిలబడి ఉన్నారు ఆమె చేతుల్లోని పేం బెత్తం వాళ్ల లేత చేతుల్లో 'ఛెళ', 'ఛెళ్లు' మని మ్రోగింది. వాళ్ల మొహాల్లో దైన్యం, ఆ దెబ్బల బాధకు తట్టుకోలేక ఏడ్చిన ఏడుపు, నా గుండెల్ని కలచి వేసింది. వాళ్ల చేతుల్లో రక్తం చిమ్మి ఉంటుందా దెబ్బలకు. అప్రయత్నంగా అరిచాను, ''ఆపండి! ఏమిటీ ఘోరం?''

ఉలిక్కిపడి రాధ నాకేసి తిరిగింది నన్ను చూసి ఆమె ముఖంలో ఎంతో సంతోషం కనబడింది అది గమనించినా ఆనందించ గలిగే స్థితిలో లేను నేను. ఒకమూల గోడ వారగా మోకాళ్లువేసి నిలబడిన యిద్దరు పిల్లలనూ, వాళ్లు పడే అవస్థనూ చూస్తూ, ''ఎందుకండీ! వాళ్లనంత రాక్షసంగా శిక్షిస్తారు? చదువంటే యింత బయంకరమైన అభిప్రాయం కల్గించడమేనా మీరు చేయ వలసినది? మీ స్కూల్లో చాల బాగ చదువు చెపుతారని పేరుంది యిదే పద్ధతన్నమాట'' అన్నాను

నా కంఠంలో వినిపించిన నిరసన ఆమెక

## నమ్మూ-నమ్మకపో

★ బెల్జియమ్‌లో ఫెర్నాండ్ టోర్‌మార్‌డి అనే ఆయనకు గొడుగు పుచ్చుకుని రోడ్డు మీద నడిచేటప్పుడు నోట్లోవున్న సిగరెట్టుని వెలిగించుకోవటం కష్టంగా అనిపించింది. అందుకని ఆయన గొడుగు హేండిల్‌లో ఒక లైటరూ, ఆరు సిగరెట్లూ అమర్చుకున్నాడు. ఒక చెయ్యి హాయిగా జేబులో పెట్టుకుని నడుస్తూ గొడుగు హేండిల్ దగ్గర బటన్ నొక్కితే సిగరెట్టూ నోటికందుతుంది, లైటరూ సిగరెట్టును వెలిగిస్తుంది.

★ చీకటిలో జరిగే రహస్యాలు ఏ మాత్రం వెలుతురు కనపడినా వెంటనే మాయమవుతాయి. అందుకని ఒక టేపు రికార్డర్ కమ్ కెమెరా ప్రత్యేకంగా చీకటి రహస్యాలను బయట పెట్టటానికి కనుక్కోబడింది. బ్యాటరీతో పనిచేసే ఈ రికార్డర్ ఒక కాండిల్ పవర్‌లో వెయ్యవ వంతు వెలుతురు ఉన్నా మాటలను రికార్డు చెయ్యటమేకాకుండా ఆ చీకటిలో ఫొటోలు కూడా తీయగలదు. మరి యింక పోలీసులకు పని సులభమవుతుందేమో.

★ లాస్ ఏంజిల్స్‌లో గుర్రాలు నాడాలంటే అంతగా యిష్టపడటంలేదు. అందుకని చౌకగా, సుఖంగా నడవటానికి వీలుగా వుండేటట్లు బూట్లు తయారుచేసి గుర్రాలకు తొడుగుతున్నారు. పైగా ఈ బూట్లు గుర్రాల ఆరోగ్యానికి కూడా మంచివట.

సేకరణ: "విమలా గౌతమ్"

---

గాల కష్టం కలిగించి ఉండాలి ఆమె ముఖం చిన్నబుచ్చుకొంది. అదే మరొకరినయితే, 'నీ కనవసరం. అవతలకు పో' మ్మని ఉండేవేమో.

"మీకు తెలీదండీ! మంచిగా చెబితే వీళ్ళు వినరు. వాళ్ల తల్లితండ్రులే వచ్చి, ఎలాగైనా సరే శిక్షించి వాళ్ళు చదువుకొనేలా చేయమంటారు మమ్మల్ని" అని, ఒక్క క్షణం ఆగి.

"మీరు "విజిటర్సు" రూములో కూర్చోండి. యిప్పుడే వస్తాను, నిముషంలో" అంది రాధ.

పిల్లలందర్నీ వాళ్ల సీట్లలో కూర్చోమని ఆమె ఆజ్ఞాపించడం వినిపిస్తోంది వెనక నుంచి

రెండు నిమిషాల్లో 'విజిటర్స్' రూము దగ్గరకు వచ్చింది రాధ. తన పాటలు రికార్డు చేసిన టేపు గురించి అడిగాను. రేడియో స్టేషను నుండి అడిగి తేవాలనీ, యీ సారి మా యింటికి వచ్చేటపుడు తెచ్చిపెడతాననీ చెప్పింది. ఏదో మర్యాదకన్నట్లు మరో రెండు మాటలు మాట్లాడి బయట పడ్డాను.

నాకు చేదుమింగినట్లుగా ఉంది మనస్సుకి ఎంత ప్రయత్నించినా, ఆ పిల్లల పట్ల రాధ ప్రవర్తనను సమర్థించుకోలేక పోతున్నాను. ఆమె తెలిసో, తెలియకో, అసలంత క్రూరంగా ప్రవర్తించగలదన్న భావమే నా హృదయం సహించలేకపోతోంది కాని రాధంటే నాకు ఎంతో యిది.. ఒక్కసారి నా మనస్సు 'గతం' లోకి జారుకుంది.

ఆ రోజు ... శ్రోతలు 'లలిత సంగీతం' రికార్డులు వినబోతున్నారని ప్రకటించింది ఆకాశవాణి. నేను పనిమీద బయటకు వెళ్లాలనుకోవడంచేత రేడియో కట్టేద్దామని లేచాను.

"ఉండనివ్వు అన్నయ్యా! నేను వింటాను" అంటూ హాల్లోకి వచ్చింది నా చెల్లెలు లలిత. నేను పాటలు విననని దానికి తెలుసు. అందుకే రేడియో కట్టేస్తానేమోనని వచ్చింది.

కుర్చీలో కూర్చుని బూట్లు వేసుకుంటున్నాను. అప్రయత్నంగా రేడియోలో నుండి వచ్చే ఆ పాట వినడంలో లీనమైపోయాను. ఏం మాధుర్యం ఆ గొంతులో! పాట పూర్తయేసరికి ఏదో మత్తులో నుండి విడివడ్డట్లు అనుభూతి కలిగింది.

"ఏమిటన్నయ్యా! ఆ పరవశం?" అడిగింది లలిత ఆశ్చర్యంగా. నాకే ఆశ్చర్యంగా ఉంది, నాకింత రసానుభూతి పొందగల జ్ఞానం ఉందా అని. నిజానికి ఆ పాటలోని సాహిత్యం మామూలుగానే ఉంది. ప్రియుని కోసం తోటలో వేచియున్న ప్రియురాలు, తన తలలోని మల్లెలూ, ఆ తోటలో సన్నజాజులూ, తనవిరహాన్ని పెంచుతున్నాయని... వగైరా. అలాగే సంగీతం కూడా అంతంత మాత్రంగానే ఉంది కాని, ఆ కంఠం!

ఆ పాటలో మల్లెలు నిజంగా విరిసిపోతున్నట్లు, వెన్నెలనిజంగాకురిసిపోతున్నట్లు మధురానుభూతిని కలిగించిన ఆ గొంతు - ఎంత పుణ్యానికి ప్రతిఫలమో! తేనెవాక లొలికినట్టు ఆ మాధుర్యం జిహ్వకు అందినట్లు - సంగీతాన్ని అంతగాలాస్వాదించటం నాకదే ప్రథమం

ఆ మాటే అన్నాను లలితతో.

"అయ్య బాబోయ్! యీవేళ వీడు నిజంగా కవిత్వమే చెప్పేస్తున్నాడ్రోయ్!" అని కాస్సేపు అల్లరిచేసి, తరవాత నా స్టేట్‌మెంటు నిజమేనని ఒప్పేసుకుంది.

నేనన్నాను మళ్ళా, "అయితే చమత్కారమేమిటంటే, అంతటి గాంధర్వమున్న వాళ్లకు సహజంగా అందాన్నివ్వడు భగవంతుడు. ఆయన పెద్ద సోషలిస్టు అటువంటి విషయాల్లో."

"ఆవిడ అందం ఎలావుంటే నీకెందుకురా అసలు? అయినా నీ వాదం నే నొప్పుకోను. మంచి అందం, గొప్పగాత్రం ఉన్న వాళ్లెందరో ఉన్నారు" అంది లలిత.

"ఏమోలే! నాకలా అనిపించింది. ఆ గాయకురాలు నిజంగా అందగత్తె కూడా అయితే..." నాలో అనుకుంటున్న మాటలు పైకే అనేశాను.

"ఊఁ! అయితే?" రెటించింది లలిత

"ఏమీలేదు... పోవే!" అన్నాను

"ఆ! ఏమీ లేకపోవడమేం! మా క్రికెట్ వీరుడు ఆ సంగీత కన్యమీద ప్రేమలో పడ్డాడన్నమాట. నాయనా! ఇంతవరకు "తొలిచూపులో ప్రేమ" గురించి విన్నాం యిప్పుడు తొలి "హియరింగ్" లో ప్రేమ గురించి చూస్తున్నాం. బహుశా దీని "ఫౌండర్" నువ్వేనేమో?" అంటూ అల్లరి మొదలెట్టింది

"అబ్బ! ఆపవేబాబూ!" బ్రతిమాలాను.

"సరేలే! యింతకీ ఆవిడగారి వివరాలు, అందచందాలు విషయాలు గ్రహించి నీకు రిపోర్టు చేయాలన్నమాట. మరి నా "ఫీజు" ఏమిస్తావ్? ఓ డబుల్ నెట్టెడ్ చీర కొంటావా? ఎంతో కాదులే, ఒక వంద రూపాయలు" దాని ధోరణికి కోపంనటిస్తూ.

"నీకు చీరకావాలంటే యిలా ఫీజు వసూలుచేయాలటే? ఎప్పుడన్నా నువ్వడిగితే"

"యిదో సరదాలేరా! అయితే నీ కా 'ఇన్ఫర్మేషన్' కావాలని ఒప్పుకున్నావన్న మాట!" నవ్వుకున్నాను

ఎలాగో రేడియో స్టేషనులో ఎడ్రసు

సంపాదించి ఆమెను కలుసుకొని వచ్చింది లలిత.

"అన్నయ్యా! రెడీగా ఉండు వంద రూపాయలతో" అందొక రోజురాత్రి అన్నాలు తింటుంటే. అమ్మ వడ్డిస్తోంది మా యిద్దరికీ.

"ఏమిటే! దేనికి వందరూపాయలు?" అడిగాను ఏమీ తెలీనట్లు

"ఏమిటా! ఆ రోజు రేడియోలో పాట పాడి తమర్ని మైమరపించిన "రాధారాణి" గారు రేపుసాయంత్రం మనింటికి "టీ"కి రాబోతున్నారు ఆవిడను చూచి తమరు మూర్ఛపోకముందే నా డబ్బు వసూలు చేసుకోవాలని" అంది లలిత

"ఎవరే ఆవిడ? వాడు మూర్ఛపోవడ మేమిటి?" అడిగింది మా అమ్మ, అర్థం గాక.

"ఎవరో కాదమ్మా! మనవాళ్లే వాళ్లది ఏలూరట. ఆమె యిక్కడ ఒక కాన్వెంటు స్కూల్లో టీచరుగా పని చేస్తోంది. మా క్లాస్‌మేట్ రమా వాళ్లింట్లోనే అద్దెకుంటోంది" అంటూ ఆవిడ వివరాలు అన్నీ ఏకరువు పెట్టింది మా సంభాషణ గురించి కూడా చెప్పింది

"బాగానే ఉన్నాయి, మీ గొడవలు" అంటూ తీయగ నవ్వింది అమ్మ

ఆ మర్నాడు మధ్యాహ్నం ఆఫీసుకు శలవు పెట్టేశాను. తలనొప్పిగా ఉందని.

"రాజకుమారా! వాళ్లు అయిదింటిదాకా రారు మనింటికి తమరు అనవసరంగా తలనొప్పి వగైరాలు తెచ్చుకొని శలవంతా ఖర్చు చేసుకో నక్కరలేదు" అంది లలిత.

అటువంటపుడు అమ్మ నా తరపు "ఏమిటే! వాడు పాపం తలనొప్పి అని యింట్లో ఉంటే ఆఫీసుకు పొమ్మంటావు నువ్వు?" అంటూ కసిరింది లలితను.

లలితకు నిజంగా రెండు వందలైనా 'ఫీజ' యివ్వవచ్చు ననిపించింది నాకు, రాధారాణిని చూశాక. అంతటి మధురగాయని ఇంత అందగత్తె కావటం, ఆమెతో పరిచయం కలగటం, నాకెంతో ఆనందంగా వుంది ఆమె నేరకంగా పొగడాలో అర్థంకాలేదు ఆమె పాటల్ని గురించి అభినందిస్తే, "థాంక్స్ అంతా మీ అభిమానం. ఏదో మామూలుగా పాడుకోవడమేగానీ, సంగీత జ్ఞానం కూడా అంతగ లేదు నాకు' అంది.

"అలా అనకండి. సంగీతజ్ఞానం సంగతేమోగాని, మీగొంతు పలుకుతుంటే వీణ మీటినట్లుంది" అన్నాను.

మా లలిత అందుకొని, "అంతేకాదు రాధారాణిగారూ! మీరు చాలా అందగత్తెలని బుజువుచేసి, మా అన్నయ్య దగ్గర వంద రూపాయలు పందెం వసూలు చెయ్యబోతున్నాను. మనిద్దరం 'ఫిఫ్టీ' 'ఫిఫ్టీ' ఏం?" అంది నవ్వుతూ. ఆమె అర్థం కానట్లు చూసింది లలిత అంతా చెప్పింది. నాకు మహాకోపం వచ్చింది.

"క్షమించండి! అది ఒట్టి అల్లరిఘటం" అన్నాను నేను నిజానికి ఆమె లలిత మాటలకు సంతోషించినట్లే నా కనిపించింది. తన అందానికి ఎంత 'కాంప్లిమెంటు' అది మరి?

నా మనస్సు రాధవైపు బలంగా ఆకర్షితమయింది. కాని నాది "వన్‌వే ట్రాఫిక్" లాంటి ప్రేమ కాదని అనడానికి ఏ ఆధారమూ లేదు ఎలాగైనా ఆమె ప్రేమ పొందాలని బాగా వాంఛించాను.

ఏదో మాటవరస కన్నట్లు "మళ్లీ రాలేదేం రాధారాణిగారు?" అనడిగాను తరువాత ఒకరోజున, లలితను.

"యిదేమిట్రోయ్! రోజూ మనింటికి రావటాని కామెకేం పని? ఆరోజైతే ఏదో నేను బ్రతిమిలాడితే వచ్చిందికాని" అంది.

# పల్లవిలేని పాట

అలా అందేకాని, లలితకూడ రాధతో బాగా స్నేహం చేసుకుంది. తరవాత ఒకటి రెండు సార్లు ఆమెని మాయింటికి భోజనానికికూడా తీసుకొచ్చింది. మేమిద్దరమూ వాళ్లింటికి కూడా వెళ్లాం ఒకసారి.

నా ప్రేమసంగతి ఎవరితోనూ చెప్పకోలేక మహా బాధ పడ్డాను కొన్నాళ్లు. అసలు యీడాది క్రితంవరకూ నా పెళ్లి చేయాలని మావాళ్లు చాల ప్రయత్నాలు చేశారు అయితే నేనింకా పెళ్లి చేసుకోనని మొండికేసుకుని కూర్చోవడంవల్ల మా నాన్నగారు, అన్నయ్య అంతగా ఆ విషయం పట్టించుకోవడం మానేశారు. ఎప్పుడన్నా అమ్మే నా ఆ విషయం ఎత్తకూడదా అనిపించేది, రాధను చూశాక.

ఒకరోజున నేనే తెగించి అమ్మనడిగాను, "రాధంటే నీ అభిప్రాయ మేమిటమ్మా" అని. మా లలితకూడా దగ్గరే ఉంది

"ఏ విషయంలోరా?" అడిగింది అమ్మ.

"అబ్బే! అసలు నీ ఉద్దేశ్యం..." అంటూ నీళ్లు నములుతున్నాను; కాస్త చెప్పకూడదా అన్నట్లు లలితకేసి చూస్తూ. అది నవ్వాపుకుంటోంది.

అప్పటికెలాగో దయదలిచి, "అది

# ధర్మపథం

## అష్ట శరీరాలు

మనకు దేహం ఒక్కటే. ఆ దేహానికి కరచరణాదులైన అవయవాలుంటాయి. విశ్వమంతటా వ్యాపించియున్న భగవంతునికి ఎన్నో శరీరాలు! కల్పితాలయిన కరచరణాదులు ఉండవు. ఆ శరీరాలు ఎనిమిది విధాలుగా ఉంటాయని పూర్వులు సంగ్రహంగా చెప్పి ఉన్నారు. వాటిని మహాకవి కాళిదాసు ప్రపంచ ప్రఖ్యాతి వహించిన తన అభిజ్ఞాన శాకుంతల నాటకంలో నాందీ శ్లోకంలో వివరించి ఉన్నాడు —

"యా సృష్టిః స్రష్టురాద్యా వహతి
విధిహుతం యా హవి ర్యా చ హోత్రీ
యే ద్వే కాల విధత్తః శ్రుతివిషయగుణా
యా స్థితా వ్యాప్య విశ్వమ్,
యా మాహుః సర్వభూతప్రకృతిరితి
యయా ప్రాణినః ప్రాణవంతః
ప్రత్యక్షాభిః ప్రసన్నస్తనుభిరవతు
వస్తాభిరష్టాభి రీశః"

బ్రహ్మ చేసిన మొదటి సృష్టి, జలం! 'అపఏవ ససర్జాదౌ' అని మన ప్రాచీనులు చెప్పతూ ఉన్నారు. ఇది జలమయమైన శరీరం. యథా శాస్త్రంగా చేయబడే హోమాన్ని ధరించే అగ్ని మరొక శరీరం. ఇది తేజోమయ శరీరం. మూడవది హోమం చేసే యజమానుని శరీరం. పగటిని కలిగించే సూర్యుడు, రాత్రిని కలిగించే చంద్రుడూ — వీరిద్దరూ మరి రెండు దేహాలు. విశ్వం అంతటా వ్యాపించియున్న ఆకాశం మరొక శరీరం చరాచరాలయిన సకల ప్రాణులకూ కారణమూ,ఆధారము అయిన పృథివి మరొక శరీరం. జీవులన్నీ ప్రాణాలతో జీవించి ఉండు

టికు ఆధారమైన వాయువు మరొక శరీరం. ఈ విధంగా శివునకు పంచ భూతములూ— అంటే - పృథివి, జలం, తేజస్సు, వాయువు, ఆకాశం అనేవి, సూర్య చంద్రులూ, యజమానుడూ ఎనిమిది శరీరాలు ఇవన్నీ ప్రత్యక్ష శరీరాలు. భగవంతునికి ప్రత్యేకంగా శరీరమంటూ ఒకటి లేదు విశ్వంలో ఉన్న సమస్త వస్తువులూ అతని శరీరమే! అంటే ఆయన అంతటా వ్యాపించి ఉన్నాడని గ్రహించాలి.

ఈ శ్లోకంలో ఈ ఎనిమిదీ శివుని శరీరాలని ఉన్నది శివునికి అష్టమూర్తి అనే పేరు దీనివల్లనే వచ్చినది అయితే విష్ణువుకు ఎన్ని శరీరాలు ? అని కొందరు అడగవచ్చు కాని శివునికీ,విష్ణువుకూ భేదం లేదు కాబట్టి ఆ ప్రశ్నకు అవసరం వుండదు. లేదా ఈశుడంటే త్రిగుణాతీతుడైన భగవంతుడని గ్రహించవచ్చును.

—బులుసు వేంకట రమణయ్య

---

కాదమ్మా! వీడు, రాధని''... అని ఆపి, ''చెప్పనా ?'' అంటూ నాకేసి ఓసారి చూచి, చటుక్కున, ''ప్రేమిస్తున్నాడే'' అంది తనూ కొంచెం సిగ్గుపడుతూ. దానికెంత ఆపేక్షో నేనంటే.

''ఏరా! నిజమేనా ?'' అడిగింది అమ్మ.

''అబ్బే! మరి''... ఏదో అనబోయాను.

''ఒరేయ్! అన్నయ్యా! యింత ఏంకరేజ్‌మెంటు ఇస్తున్నా యింకా పుంజుకోలేకపోతే ఎలా పనికొస్తావురా ?'' అంది జాలి నటిస్తూ. నేను నవ్వాను, అమ్మకేసి చూసి

పరిస్థితులన్నీ నాకు అనుకూలిస్తున్నట్లే ఉన్నాయి. మా యింట్లో ఎవరికీ అభ్యంతరం లేకపోయింది. నా ప్రేమ విషయంలో. నాకు తెలిసి, ఏ ప్రేమకథా యింత సాఫీగా, విజయవంతంగా సాగిపోవడం అరుదు.

ఒకసారి లలితనేఅడిగాను, ''ఆ అమ్మాయిని కూడా అడిగితే మంచిది కాదుటే, అసలిష్టముందో లేదో ?'' అని, అడగమన్నట్లు సూచిస్తూ.

''వెర్రి అన్నయ్యా! నిన్ను నువ్వు ఎందుకురా అలా తక్కువ చేసుకుంటావు? నేనంటే నిన్ను ఆటలు పట్టిస్తున్నాను కాని, నీ పర్సనాలిటీకి, అందానికి, ఉద్యోగానికి, నిన్ను చూసి ఏ పెళ్ళికూతురు కాదంటుందిరా ?'' అంది పొంగిపోయాను నా అర్హతలన్నీ తలుచుకొని.

''అదికాదే! వేరే ఏవైనా కారణాలుండవచ్చు... అసలు తెలుసుకోవడం మంచిది కదా అని''... నా మాట మధ్యలోనే

''నీకా సందేహాలేం అక్కరలేదు. నేను అభయమిస్తున్నానుగా! వాళ్ళ తల్లి తండ్రులతో మాటాడ్డమే తరువాయి'' అంది ధీమాగా.

దానికేదో అధారం లేనిదే అలా అనదు అంటే రాధకుకూడ నేనంటే యిష్టమేనన్న మాట. నాకు నిజంగానే మేఘాలమీద తేలుతున్నట్లుంది మంచి రోజు చూసుకొని ఎవరినైనా వాళ్ళ ఊరు పంపిద్దామనుకొంటున్నారు మావాళ్ళు.

ఇంక నాకు ప్రతిరోజూ ఒక యుగంలా గడుస్తున్నది. ఎప్పుడు రాధారాణీ, నేనూ, ఒకటవుతామా! ఆమె అందంలో, ఆ దివ్య గాంధర్వంలో, ఎప్పుడు లీనమైపోతానా అని, ఒకటే కలలు.

* * *

స్కూలు నుండి వచ్చి ఇంట్లో పడుకున్నా నన్నమాటేగాని మనసంతా అదోలా అయిపోయింది. నాది రాధపట్ల నిజమైన ప్రేమ కాదేమో! లేకపోతే యింత చిన్న విషయాన్ని అంతగా చేసుకొని బాధపడతానా!

నా ఆరాధ్య దేవతగా ఊహించుకొంటున్న రాధ రూపం ఆ సమయంలో ''ఫొటో నెగటివ్'' లాగా ఎందుకు కనబడుతోంది? నిన్నటిదాకా మనసులో ఊహించుకొంటున్న మధురమైన ఊహలు యీ వేళ ఎందుకకరువైనాయి? ఒకటే సమాధానం లభిస్తోంది. ఏ వ్యక్తి అయినా మరో మనిషి పట్ల ఎలా ప్రవర్తించాలి అన్న విషయంలో ప్రాథమికంగా నాకు గల అభిప్రాయాలకు వ్యతిరేకంగా ఉంది రాధ చర్య అంత చిన్న కారణంగా, నా ప్రేమ ఎగిరిపోతుందా, లేదా నా ప్రేమకు? ఆలోచిస్తున్నాను.

త్వరలో
కొత్త సీరియల్
వెన్నెల కన్నెలు
ప్రారంభం!

* * *

రాధా వాళ్ళ ఊరు ఎవరూ వెళ్ళనక్కరలేదనీ, ఆ ప్రయత్నంచెయ్యవద్దనీ నేననడం విని ఏమీ అర్థంకానట్లు చూశారు మా వాళ్ళంతా. ఎంత తరచి అడిగినా కారణం చెప్పలేదు నేను. నాకు తెలుసు, నా కారణం వాళ్ళ దృష్టిలో ఎంత బలహీనమైనదో, ఎంత సహజంగా రాధ ప్రవర్తనను వాళ్ళు అంగీకరించగలరో!

అయితే. ఎంత తప్పించుకుందామన్నా లలితతో చెప్పక తప్పలేదు నా కారణాలు. అది తిట్టిందంటే దాని తప్పులేదు. రాధను నా వైపుకు ఆకర్షింప చేయడంలో దాని పాత్ర ఉందని నాకు తెలియకపోతేగదా!

లలిత అంది, ''ఒరేయ్! నీకు బుద్ధుందో లేదో నాకు తెలియదు గాని, అసలే కారణం చెప్పలేకపోతున్నావంటే నీకు మతి సరిగ్గా లేదనుకోవాలి''

చెప్పాను మెల్లిగా దానితో నాకు కూడా కొంచెం ఆశవుంది, అది నన్ను అర్థంచేసుకోగలదని ఏదైనా ఘోరాన్ని గురించి విన్నా ఆఖరికి పేపర్లో చదివినా, నా మనసెంత వికలమైపోతుందో, మనిషి క్రౌర్యానికి మరో మనిషి గురవటం చూడలేక భోజనం కూడా మాని నేను బాధపడటం, దానికి తెలుసు.

నా మాటలు వింటూ, నా ప్రక్కనే వచ్చి కూర్చుంది లలిత.

''లల్లీ! ఏమాత్రం క్రౌర్యాన్ని చూడలేకపోవటం ఒక బలహీనతే కావచ్చుకాని నేను దాన్ని దాటలేకపోతున్నానమ్మ! నాకుకాబోయే అర్థాంగికి అన్ని అర్హతలూ మించి, సున్నితమైన, పరిపూర్ణమైన దయాగుణ ... ఉంటేనే ఆమెను నేను ఆరాధించగలన... ఈవేళే తెలుసుకున్నాను నన్ను నువ్వొక్క దానివే అర్థంచేసుకుంటే చాలు'' అన్నాను

లలిత నావంక ప్రేమగా చూస్తూ, ''ఎం... సున్నితంరా నీ మనసు! నీకు తగిన భార్య ఎక్కడ దొరుకుతుందా అని ఆలోచిస్తున్నాను'' అంది తన సహజ ధోరణిలో

కొంచెం ఊరట కల్గింది, రాధక... అన్యాయం చేస్తున్నానన్న బాధకు కాని ఏ... చేయను? నా ''పాటకు పల్లవి ప్రాణం'' అనుకున్న ... నేనూహించుకున్న రాధకీ, టీచరమ్మ రాధ... ఎంతో వ్యత్యాసం వుంది అదో అగాధం దానికి ఎ రధి కట్టలేనంటోంది నామనసు